# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 11 మార్చి, 2026 | పేజీలు : 08




## మహిళా దినోత్సవ క్రీడోత్సవాలు ప్రారంభం

2



## రేగోడ్‌లో మండల పరిషత్ కార్యాలయంలో అలంకారప్రాయంగా జనరేటర్

### తుప్పు పట్టినా పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/రేగోడ్ :** మెదక్ జిల్లా రేగోడ్ మండల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన జనరేటర్ అలంకారప్రాయంగా మారింది. ప్రజాధనం వృధాగా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రేగోడ్ మండల పరిషత్ కార్యాలయం వద్ద 2007 సంవత్సరంలో జనరేటర్ బిగించారు. అప్పట్లో జిల్లా రాష్ట్రస్థాయి అధికారులు నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ తిలకించేలా మండల అధికారులకు సౌకర్యాలు కల్పించారు. టీవీ పరికరాలతో పాటు విద్యుత్ అంతరాయంకు జనరేటర్ ఏర్పాటు చేశారు అప్పటి నుండి జనరేటర్ వాడకపోగా అలంకారప్రాయంగానే ఉంది. వీడియో కాన్ఫరెన్స్ పరికరాలు మాయమైపోగా జనరేటర్ తుప్పు పట్టిపోతుంది. జనరేటర్ వినియోగించుకుంటే మండల పరిషత్ కార్యాలయంతో పాటు వెలుగు ఉపాధి హామీ కార్యాలయంలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ఉపయోగపడేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జనరేటర్ రిపేర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం

## కెజిబివి పాఠశాల సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవి) పాఠశాలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులతో మాట్లాడిన మంత్రి, వచ్చే నాలుగు రోజులు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మంత్రి పరిశీలించారు. భోజన నాణ్యత, వంటశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవి విద్యార్థులతో కలిసి మంత్రి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులతో సత్సంభాషణ జరిపి వారి చదువులు, వసతి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యాసానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డీఈఓ సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



2

## డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

ఈగల్ టీమ్ ఏసిపి బుచ్చయ్య

డ్రగ్స్ వినియోగిస్తే 1908కు సమాచారం ఇవ్వాలి

## ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

2

## జనాభా గణన-2027 నిర్వహణకు అధికారులకు శిక్షణ

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



2

## డ్రగ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

నార్కొటిక్ ఎస్‌పి సీతారాం



2

## డ్రగ్స్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### నార్కొటిక్ ఎస్‌పి సీతారాం

**ప్రజాపక్షం/జనగామ:** డ్రగ్స్ నివారణ సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని నార్కొటిక్ ఎస్‌పి సీతారాం అన్నారు. ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం జనగామ పోలీస్‌ల ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై భారీ ర్యాలీ నిర్వయించారు. అనంతరం జనగామలోని ఎన్‌ఎంఆర్ గార్డెన్‌లో సిఐ సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో నార్కొటిక్ ఎస్‌పి సీతారాం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. డ్రగ్స్ అనేక అనర్థాలకు దారి తీస్తుందన్నారు. పుట్టినా.. చనిపోయానా, పెళ్లిళ్లు, పేరంటాలు ఇలా అన్నింటికి మద్యం సేవించడం అలవాటుగా మారిందన్నారు. జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ కడకంచి బాలమణి మాట్లాడుతూ ఒకనాటి ఆదర్శ భావాలు పోయాయని, నేడు యువకులు పూర్తిగా మద్యానికి బానిసై భవిష్యత్తు నాషనం చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పర్వతాలు, డాక్టర్ శ్రీలేఖ, సిఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ భరత్‌కుమార్, చెన్నకేశవులులో పాటు పోలీస్ సిబ్బంది, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/ములుగు** : ములుగు మండలంలోని దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఆర్‌బిఎస్‌కే వైద్య బృందం, ఆర్‌బిఎస్‌కే మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీలత, అలాగే వైద్యులు డాక్టర్ అరవింద, డాక్టర్ మనోహర్, డాక్టర్ పవన్, డాక్టర్ వినోద్, డాక్టర్ జాన్సన్, డాక్టర్ సునీత, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ సుజిత్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి, పాఠశాల హెల్త్ సూపర్‌వైజర్ దీపిక, ఫార్మసీ ఆఫీసర్ మాధురి, ఏఎన్‌ఎం సుభాషిణి పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ములుగు :** ములుగు మండలం అబ్బాపూర్ గ్రామ పరిధిలోని శ్రీరాములపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జవాన్ గోనే రమేష్ కుటుంబాన్ని ఎక్స్ సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థికసాయాన్ని అందజేశారు. సంఘం అధ్యక్షుడు సురేంద్రనాథ్ రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.35వేల అందజేసి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ తప్పెట్ల రాజేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనాభా గణన–2027 నిర్వహణకు అధికారులకు శిక్షణ

**ప్రజాపక్షం/హనుమకొండ :** దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్న జనాభా గణన–2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా, డివిజన్, మండల స్థాయి జనాభా గణన అధికారులతో పాటు వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన జనాభా గణన అధికారి చాహత్ బాజ్‌పాయి మంగళవారం ప్రారంభించారు. దేశంలో నిర్వహించబడుతున్న 16వ జనాభా గణన ఇదే కాగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి జనాభా గణన కావడం విశేషమని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. జిల్లాలో అలాగే వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలో జనాభా గణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలు, బాధ్యతలపై అధికారులకు ఈ శిక్షణలో సమగ్ర అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా జనాభా గణన యొక్క ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించారు. జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్), గృహాల గణన నిర్వహించబడుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుంది. రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుంది. మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జనాభా గణన విభాగం హైదరాబాద్‌కు చెందిన సంయుక్త సంచాలకులు డి.సుబ్బరాజు, గణాంక అధికారి ఎస్. సతీష్ మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి, డీఎఫ్ఓ, ఆర్డీఓలు, వరంగల్ మహానగర పాలక సంస్థ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు మరియు ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ములుగు :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని మొదటి విడతలో మంజూరైన లబ్దిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, వెంకటాపూర్ మండల కేంద్రంలో, నల్లగుంట, ఎల్లారెడ్డిపల్లె గ్రామాలలోని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను, గ్రామాల్లో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపూర్, నల్లగుంట, ఎల్లారెడ్డిపల్లె, గ్రామాల్లో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, వాటిలో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, మిగిలినవి ఏఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను లబ్దిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్దిదారుల అకౌంట్‌లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. ఏ కారణాల చేత ఇండ్ల నిర్మాణాలు పెండింగ్‌లో ఉన్నాయి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండగ వరకు గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. మంజూరు చేసి ఇళ్లను లబ్దిదారులు ఏప్రిల్ నెలలో పనులు ప్రారంభించక పోతే రద్దు చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సూర్యనారాయణ, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ, రామప్ప ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మిల్కురి ఐలయ్య, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణకు కృషి

### వంగర ఎస్సై దివ్య

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి నివేదన 99 రోజుల సదస్సులో భాగంగా మంగళవారం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో గాంధీనగర్ స్కూల్, వంగర పీవీ రంగారావు రెసిడెన్షియల్ స్కూలులో డ్రగ్స్ నివారణ కోసం టీజీఎన్ ఏబీ సహకారంతో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వంగర ఎస్సై దివ్య మాట్లాడుతూ యువత చాలా మంది మత్తు



పదార్థాల బారినపడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సర్పంచ్, స్కూల్ హెడ్మాస్టర్ టీచర్స్, మెడికల్ ఆఫీసర్స్, ఆశ వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పింఛన్ ఇప్పించండి.. బాంచన్..

### ఎంపిడిఓ ఆఫీసు ముందు దివ్యాంగుడి కంటతడి

**ప్రజాపక్షం/నర్సింహులపేట :** ఆరేండ్లుగా ఓ దివ్యాంగుడు పెన్షన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. దీంతో విసుగు చెంది ఎంపీడీవో ఆఫీసు మెట్లపై కూర్చొని చేతులు జోడించి కంటతడి పెట్టిన సంఘటన అందరిని కలచివేసింది. మండల కేంద్రానికి చెందిన గండి వంశీకృష్ణకు తండ్రి చనిపోగా తల్లి సోమలక్ష్మి కూలీ పనులు చేస్తూ



కుటుంబాన్ని పోషిస్తుంది. కుమారుని మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో ఆసుపత్రుల చుట్టూ తిరగలేక, మందులు కొనడానికి డబ్బులు లేక ఆర్థికంగా ఇబ్బందులు తప్పడం లేదని కన్నీరుమున్నీరయ్యారు. కూలీ పనులు చేస్తే తప్ప పూట గడవదని కుమారునికి పెన్షన్ వస్తేనన్న మందులు కొనడానికి కొంత ఆసరాగా ఉంటుందని భావోద్వేగానికి లోనయ్యారు. గత ప్రభుత్వం నుండి నేటి వరకు అన్ని సర్టిఫికెట్లు పట్టుకుని తిరిగినా పెన్షన్ మంజూరు కావడం లేదన్నారు. ఆఫీసుల్లో అనేక మార్లు అడగగా ఆన్‌లైన్ అయిందని రెండు, మూడు నెలల్లో పెన్షన్ మంజూరు అవుతుందని ఆఫీసర్లు చెబుతున్నారని తెలిపారు. పై ఆఫీసర్లు స్పందించి త్వరగా పెన్షన్ అందేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళా దినోత్సవ క్రీడోత్సవాలు ప్రారంభం

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా క్రీడోత్సవాలను మంగళవారం ఉదయం లాంచనంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రెండు రోజుల పాటు నియోజకవర్గ స్థాయి మహిళా క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని, మార్చి 12వ తేదిన పటాన్‌చెరు డివిజనన్ పరిధిలోని జీఎంఆర్ కన్వేన్షన్ సెంటర్లో వేలాది మంది మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరావు, రాములు, సుధాకర్, సిఐ వినాయక్ రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ,వ్యాయామ ఉపాధ్యాయులు మహిళాక్రీడాకారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం

**ప్రజాపక్షం/రాయపర్తి :** డ్రగ్ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈగల్ టీమ్ ఏసిపి బుచ్చయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి పాలన 99 రోజుల కార్యక్రమంలో ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలు, సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి బుచ్చయ్య మాట్లాడుతూ మత్తు కోరల్లో చిక్కి ఎంతో మంది యువత భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా డ్రగ్స్‌ను వినియోగించిన, విక్రయించిన 1908 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, తహసీల్దారు ముల్కనూరి శ్రీనివాస్, ఎంపిడిఓ గుగులోత్ కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, కస్తూర్బాగాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, ఉప సర్పంచ్ మచ్చ రమేస్, తదితరులు పాల్గొన్నారు.

## ఫూలే స్ఫూర్తితో సగభాగం వాటా సాధించాలి



### వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్

**ప్రజాపక్షం/వరంగల్ లీగల్ :** రెండు వందల ఏండ్ల క్రితమే మహిళా అభ్యున్నతికి విద్య నేర్పడంతో పాటు, సామాజిక రుగ్మతలను రూపుమాపి అవనిలో సగమైన మహిళా సమాజం గౌరవంగా బ్రతకడం కోసం మాతా సావిత్రిబాయి పూలే చేసిన త్యాగపూరిత పోరాట స్ఫూర్తితో మహిళా న్యాయవాదులతో పాటు మహిళా సమాజం అన్నిటిలో సగభాగం వాటా సాధించాలని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ల సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్రల అధ్యక్షతన సావిత్రిబాయి పూలే హాల్‌లో మంగళవారం జరిగిన సావిత్రిబాయి పూలే వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ మహిళా సంయుక్త కార్యదర్శులు రేవూరి శశిరేఖ, రేణిగుంట నాగేంద్ర మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొదలుకొని ఎందరో త్యాగపలంగా మహిళలకు విద్యతో పాటు ఎన్నో హక్కులు కల్పించబడ్డాయన్నారు. ఐఎల్‌పిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ మహిళా న్యాయవాదులు ఐక్యంగా పోరాడి న్యాయవాద రక్షణ చట్టం, అడ్వకేట్ అకాడమీ సాధించుకోవాలని, న్యాయవాద వృత్తిలో నమోదు చేసుకున్న మహిళ న్యాయవాదులకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ స్టైఫండ్ ఇవ్వాలని అన్నారు. బార్ అసోసియేషన్ నాయకులు మైదం జయపాల్, నలిగంటి శివప్రసాద్, కె.నిర్మలా జ్యోతి, మహేందర్, తోట అరుణ, కొక్కొండ రమేష్, ఐఎల్‌పిఎ నాయకులు సాయిని నరేందర్, విలాసాగరం సురేందర్ గౌడ్, జన్ను పద్మ, న్యాయవాదులు గోపిక రాణి, పద్మలత గౌడ్, జలజ, సిరిమల్ల అరుణ, లలిత కుమారి, రత్న మంజుల, శ్రీలత, గంధం శివ, ఐత ప్రసాద్, నాగేంద్రచారి, నరసింగరావు, పద్మ యాదవ్, సరిత, సుకన్య, దీప, వీణ, జయశ్రీ, శృతి, ప్రవీణ, అనిత, సౌందర్య, అంజలి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నాగూర్ల వెంకన్న జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ సీడ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో, నర్సక్కపల్లి గ్రామంలో వేడుకలు నిర్వహించారు. వెంకన్న అభిమానులు కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. యువసేన నాయకులు లోకటి నగేష్, రైతు నాయకులు వరికెల కిషన్ రావు, మండల పర్టీలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు పోశాల అశోక్ గౌడ్, వరికోల్ ఉపసర్పంచ్ మూరాల భుజంగరావు, చౌళ్ల రామారావు, నాగూర్ల సంతోష్, తిరుపతి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిను దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 48, 49 డివిజన్ల పరిధిలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ బోనాల సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు, భక్తులతో కలిసి ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం సీడీఎఫ్ నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘ కులస్తులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మండ కుమార్ స్వామి(45) గీత కార్మికుడిగా కొనసాగుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు లాగానే ఆదివారం సాయంత్రం కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కిన కుమారస్వామి అదుపుతప్పి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలయి రక్తస్రావం అధికంగా ఉండడంతో కుటుంబ సభ్యులు వెంటనే హనుమకొండలోని బ్లూ లైన్ హాస్పిటల్ లో కుమారస్వామిని చేర్చి చికిత్స అందిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమారస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించడంతో పాటు వైద్యానికి సహాయ సహకారాలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలి




**ప్రజాపక్షం/వేలేరు :** నేటిసమాజంలో మహిళలు ఆర్థిక సామాజిక, రాజకీయ రంగాలలో స్వతంత్రంగా రాణిస్తూ మహిళా సాధికార దిశగా కృషిచేయడమే కాకుండా గ్రామఅభివృద్ధి కోసం కృషిచేయాలని కమ్మరిపేట గ్రామసర్పంచ్ జోడుముంతల కిరణ్ గ్రామమహిళలకు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని కమ్మరిపేట గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామసభను ఏర్పాటు చేసి చదువుల తల్లి సావిత్రీభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో(టిజిఎన్ఎబి) సిఐ ఎ పూర్ణేశ్వర్, వేలేరు ఎసై ఎ. సురేష్ మండలంలోని పీచర. సోడశపల్లి, మల్లికుదుర్ల, వేలేరు గ్రామాలలో (డ్రగ్స్, గంజాయి, కొకైన్) మత్తు పదార్థాల వాడకంపై అవగాహన కల్పించిన అనంతరం కమ్మరిపేట లోని గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామసర్పంచ్ కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభకు హాజరై మత్తు పదార్థాలు (డ్రగ్స్, గంజాయి, కొకైన్) వాడకం కల్ల కలిగే అనర్థాల గూర్చి మాట్లాడారు. సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ గ్రామంలోని యువత మత్తు పదార్థాలు (డ్రగ్స్, గంజాయి, కొకైన్)లాంటి మహమ్మారికి బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జోడుముంతల కిరణ్, ఉపసర్పంచ్ సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి మొగిలిచెర్ల చంద్రమౌళి, సిఐ పూర్ణేశ్వర్, ఎసై సురేష్, హెచ్ఇఒ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయితీ కార్యదర్శి సౌజన్య, అంగన్‌వాడి సిబ్బంది, ఆశాకార్యకర్తలు, ఎఎన్ఎం పూమాదేవి, వార్డు సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాలల రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం




**ప్రజాపక్షం/నడికూడ :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నడికూడ మండలంలోని చౌటుపర్తి, ముస్త్యాలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల రక్షణ,మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు.నార్కోటిక్స్ డిఎస్పి రమేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సామాజిక అంశాలపై, విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వేధింపులకు గురైతే తక్షణమే 1098 హెల్ప్‌లైన్ నంబర్‌ను ఆశ్రయించాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలన యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా చదువుపై దృష్టి సారించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోపరకాల ఎస్సై పవన్, సర్పంచ్ వెంకటేష్, పాఠశాల హెచ్ఎంలు రాజేందర్ బాబు, శ్రీనివాస్, ఉప సర్పంచ్లు వినయ్, బోట్ల శ్యామల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గూడెం రమ్య, కార్యదర్శులు కరుణశ్రీ,నాగరాజు,వార్డు మెంబర్ రఘు, ఓదెల సమ్మయ్య, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం,ఈగల్ ఫోర్స్ ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొనగా విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా పోలీసులు ఆకాంక్షించారు.

# విశ్వబ్రాహ్మణ సోసైటీలకు బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి, సంక్షేమ, సమాఖ్య వర్కింగ్ మేనేజ్‌మెంట్ కమిటీ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు తౌవిటి సదానంద చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, రాష్ట్ర కోశాధికారి కాసుల కిరణ్ కుమార్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ సంస్థకు అనుబంధంగా సొసైటీస్ ప్రాథమిక విశ్వ బ్రాహ్మణ కో అపరేటివ్ సొసైటీస్ 1964కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహకార చట్టము అనుసరించి జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి అధికారి వద్ద ఆన్లైన్ ద్వారా 11 నుండి 15 సభ్యులు కలసి ప్రాథమిక విశ్వ బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పడి రిస్ట్రేషన్ అవుతుందన్నారు. ఈ రిజిస్ట్రేషన్‌ను తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కో అపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్‌లో అనుబంధం సోసైటీగా రిజిస్ట్రేషన్ చేసిన సొసైటీస్‌ని ఒక సంవత్సర కాలం నుండి సొసైటీలు రిజిస్టర్ కావడం లేదు. ఆన్‌లైన్ సిసిజిని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసినందని, వెంటనే ప్రభుత్వం కో ఆపరేటివ్ సొసైటీలు రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం అను మతించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోలోజు రాజ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాచనపల్లి కవిత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాచనపల్లి రజిత తదితరులతో పాటుగా నాయకులు పాల్గొన్నారు.

# జానపద గిరిజన విజ్ఞానపీఠంలో పరిశుభ్రత డ్రైవ్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వరంగల్ హంటర్‌రోడ్‌లోని నురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో క్యాంపస్ పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన స్పెషల్ డ్రైవ్‌లో పీఠం సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పీఠం ప్రాంగణాన్ని పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ అలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, డాక్టర్ నోముల రాజు, డాక్టర్ సునీత, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుక్బేరర్ సిద్ధోజు సునంద, సిబ్బంది ఆంజనేయులు, ఆశోక్, సులోచన, కస్తూరిబాయి, పరిశోధకులు సోనబోయిన సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ప్రహారీగోడ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని బండతండ గ్రామంలోని ప్రభుత్వపాఠశాల ప్రహారి గోడనిర్మాణానికి మంగళవారం గ్రామ సర్పంచ్ మాలోతు అరుణ నాగరాజు శంకుస్థాపన చేశారు.అనంతరం అదేపాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి చిన్నారులకు సరఫరా చేస్తున్న పోషక ఆహారంతో పాటు పలురికార్డులను పరిశీలించారు,ఈసందర్భంగా సర్పంచ్ అరుణ మాట్లాడుతూ స్టేషన్ ఘన్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి రూ,14లక్షల నిధులు మంజూరు చేయగా పాఠశాల ప్రహారిగోడ నిర్మాణం చేయడం జరుగిందని త్వరలోనే ఎంఎల్ఎ కడియం శ్రీహరి సహాయసహకారాలతో గ్రామపంచాయితీ భవన నిర్మాణాన్ని కూడా చేసుకుంటామని తెలిపారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలోని అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందించే పోషకఆహారంతో పాటు పలురికార్డులను పరిశీలించి చిన్నారులకు సకాలంలో నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నం అంగన్ వాడీ టీచరుకు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలోతుఅరుణనాగరాజు,ఉపసర్పంచ్ రాజేశ్వరి, చింతలతండ సర్పంచ్ రాజు, పిఆర్ ఎఇ రూపావతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భానుప్రసాద్, అంగన్‌వాడీ టీచర్ భూక్య స్వరూప, భీక్యనాయక్, పాపయ్య, నానియా, రమేష్, రాజు, వార్డు సభ్యులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తిః** మండల కేంద్రంలోని కొత్త రాయపర్తికి చెందని రాగిపెల్లి రాజబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, బందెల బాలరాజు, గజవెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము, ఉబ్బని సింహాద్రి, పీరని వెంకన్న, ఐత జంపి, గారే విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## యవ్వన దశలో సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ

**ప్రజాపక్షం/మరిపెడ :** యవ్వన దశలో ఉన్న బాలికలపై సోషల్ మీడియా ప్రభవం ఎక్కువ అని బాలికల సాధికరత చైర్ పర్సన్ డాక్టర్ నాగావాణి అన్నారు. మంగళవారం మహబుబాద్ జిల్లా మరిపెడ టిఎస్ మెడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ అక్తరుజ్జ మాన్ ఆధ్వర్యంలో జరిగిన బాలికల సాధికారత, యవ్వనదశ ప్రభవం అనే అంశంపై జరిగిన కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా హజరై ఆమె అవగహన కల్పించారు. ఈ సందర్బంగా ఆమే మట్లడుతూ చదువుకోవడంతో కలిగే ప్రయోజనాలు, యవ్వన దశలో ఎదురయ్యే సమస్యలు, చేసే పొరపాట్లు, సామజిక మాధ్యమాల దుర్వినియోగంతో ప్రభవం, వివాహ వయస్సు, చట్టాలపై విద్యార్డులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఇంచార్జ జి.భానుచంద్రిక, బాలుర ఇంచార్జ నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకై చలో హైదరాబాద్



హైదరాబాద్‌కు తరలిన ఉద్యమకారుల ఫోరం లీడర్లు

**ప్రజాపక్షం/నర్సింహులపేటః** తమ హక్కుల సాధన కోసం హైదరాబాద్‌లోని గన్ పార్కు వద్ద జరగనున్న మిలియన్ మార్చ్‌కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం లీడర్లు మంగళవారం బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మలిదశ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణలను సైతం లెక్కచేయకుండా పోరాడమన్నారు.గత ప్రభుత్వం తమకు అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమను గుర్తించాలని అలాగే గుర్తింపు కార్డులు ఇచ్చి డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సమ్మెట సమ్మయ్య,వీరస్వామి,లాలు,రమేష్,బొమ్మగాని వెంకన్న,సాయికృష్ణ,వెంకటయ్య ఉన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో పూజలు

**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండలం వెంకటాపురం గంగదేవి తండాలో దుర్గమ్మ బోనాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులతో కలిసి ఆశీర్వదాలు పొందారు. ఈ కార్యక్రమంలో మార్కెట కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, సర్పంచ్ జాటోత్ కవిత అఖిల్, మాజీ సర్పంచ్‌లు జాటోత్ హటియా నాయక్, వంగాల బాబు, బండారు సత్యం పాల్గొన్నారు.

## పశువుల సంత లీజు కోసం గ్రామసభ



**ప్రజాపక్షం/గూడూరు :** గూడూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పశువుల సంతకు సంబంధించిన 2025–2026 సంవత్సరం లీజు గడువు ఈనెల 31 వతేదీతో ముగియనుంది. తదుపరి 2026–2027 సంవత్సరానికి సంత తీజును మంజూరు చేయాడానికి ఈనెల 12వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు గూడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పీసా కమిటి చైర్మన్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ తెలిపారు. ఈ గామసభ సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ అధ్యక్షతన జరగనుండగా సంత లీజును పోందదలచిన ఆసక్తిగల వ్యక్తులు గ్రామసభలో పాట్లోని పంచాయతీ నిబంధనల ప్రకారం లీజు పోందవచ్చని అమే సూచించారు. గ్రామసభకు ప్రజలు పెద్ద సం ఖ్యలో హాజరుకావాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి పంచాయతీ కార్యదర్శి అశోక్ వార్డు సభ్యులు ఇనుముల యాకంబ్రం వాంకుడోత్ శ్రీనువాస్ గార్లపాటి శిరీష పత్తేం వెంకన్న గొనే శిరీష చీరబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు

**ప్రజాపక్షం/గూడూరు:** ఆడబిడ్డల ఆరోగ్యం రక్షణకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సర్వైకల్ క్యాన్సర్ నివారణ కోసం నిర్వహిస్తున్న హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బీజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన హెచ్‌పిసి టీకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి బాలిక ఈటీకా తీసుకునేలా తల్లిదండ్రులు పోత్సహించాలని తద్వారా రేపటి మహిళా తరం క్యాన్సర్ బారిన పడకుండా కాపాడవచ్చని ఆయన పేర్కోన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆరోగ్య సేవలను అన్ని బాలికలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయోధ్యపురం డాక్టర్ యమునా ఆరోగ్య సిబ్బంది బాలికలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలి

### మండలంలో పలు పాఠశాలలు సందర్శించిన జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ ఎం సంతోష్

### మండలంలో ప్రధానోపాధాయులతో సమీక్ష సమావేశం ఎంఇఒ రవికుమార్



**ప్రజాపక్షం/గూడూరు :** రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గూడూరు మండలానికి చెందిన విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా దైర్యంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయ కో ఆర్డినేటర్ ఎం సంతోష్ తెలిపారు. మంగళవారం గూడూరు మండలంలోని పలు ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈసందర్బంగా కెజిబివి విద్యాలయం బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షలపై దైర్యం కల్పిస్తూ మెరుగైన ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు.మండలంలో ప్రధానోపాధాయులకు సమీక్ష సమావేశం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ రవికుమార్ ఆధ్వర్యంలో అన్ని మాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రవికుమార్ మాట్లాడుతూ ఈవిద్యా సంవత్సరంలో గూడూరు మండలంలో మొత్తం 508 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్నారుతెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. విద్యార్థుల విద్యాప్రగతి ఆరోగ్యం పరీక్షలు నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించివివరించారు.ఈకార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రధానోపాధ్యాయులు ఏఎస్సీ సంతోష్ సీఇర్పీలు పాల్గోన్నారు.

# మెకానిక్ చిత్రకారుడు : అట్టముక్కలపై అనేక చిత్రాలు



**ప్రజాపక్షం/నర్సింహులపేటః** నర్సింహులపేట మండలంలోని ఎర్రలచ్చయాబంజారాకు చెందిన దయాకర్ వృత్తి రీత్యా కరెంట్ మెటారు మెకానిక్‌గా పనిచేస్తున్నాడు.చిన్నప్పటి నుండి చిత్రాలు గీయడం పట్ల ఎనలేని మక్కువ ఉండటంతో బండల మీద,గోడల మీద సుద్దముక్కలు,బొగ్గు ముక్కలతో తనకు నచ్చిన బొమ్మలు వేయడం ప్రారంభించాడు. మండల కేంద్రంలో కరెంట్ మెటారు మెకానిక్‌గా షాపు పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.అయిన చిత్రాలు వేయడంపై తనకు ఉన్న ఇష్టాన్ని వదులుకోలేని దయాకర్ తన షాపులో వాడి పడేసిన అట్ట ముక్కలపై చిత్రాలు వేసేవాడు.కొంత మంది తన స్నేహితుల చిత్రాలను వేయగా వాటిని ఫోటో ప్రేమ్‌లు కూడా కట్టించుకున్నారు.ఈ క్రమంలో అట్ట ముక్కలపై అనేక మంది స్వతంత్ర సమరయోధులు, రాజుల, చక్రవర్తుల,క్రీడాకారుల, హీరోల, గొప్ప గొప్ప వ్యక్తుల బొమ్మలను అట్టముక్కలపై వేస్తూ పెయింటింగ్‌పై తనకున్న మక్కువను చాటుకున్నాడు.దయాకర్ వేసిన అట్టముక్కల చిత్రాలను చూసిన గ్రామస్థులు అబ్బురపడుతు ప్రశంశల జల్లు కురిపిస్తున్నారు.తనకున్న చిన్న వనరులను ఉపయోగించుకుని చిత్రాలు గీస్తూ అందరి మన్ననలు పోందుతున్నాడు.పెయింటింగ్ పోటీలలో పాల్గొనాలని ఉన్న ఆర్థిక ఇబ్బందులు,సరైన గైడెన్స్ లేక పాల్గొనలేకపోతున్నానని ఎవరైనా ప్రోత్సాహం అందిస్తే పోటీలలో పాల్గొని తన ప్రతిభను చాటుతానని తెలిపారు.

# గాలికుంటు టీకాలతో పశువులకు రక్షణ



**ప్రజాపక్షం/మరిపెడ :** మానవ మనుగడ పశుసంపదతో ముడిపడి వుందని, పశుసంపద నుండి లభించే పదార్ధలతో శిశువు నుండి వృద్ధుల వరకు జీవనం కోనసాగిస్తారని,పశుసంపదను రోక్షించుకోవల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పైన వుందని మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా పశువైద్యా,పశుసంవర్ధక శాఖా, జిల్లా అధికారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మరిపెడ మున్సిపల్ కార్యలయంలో జరిగిన గాలికుంటు వ్యాది వ్యాక్సినేషన్ కార్యక్రమానికి మండల ఆధ్యాక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి తో కలిసి ముఖ్య ఆతిధిగా హజరయ్యారు.అనంతరం రైతులకు పశు సంపద సంరక్షణ పై వైద్యులచేత అవగాహన కల్పించి, సందెహలను నివృత్తి చేశారు.నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి సంభందించిన కరపత్రలను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యాక్షులు షేక్ తాజుద్ధీన్, వైస్ చైర్మన్ కాలం సునిత రవిందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు మెరుగు రాము,ఇస్లావత్ తిరుపతి,జాటోతు సురేష్, లూనవత్ రమేష్, గుగూలోతు నీలా, కాంతమ్మ, గంట్ల గౌతమ్ రెడ్డి,భుక్యా బేబీ, సత్యవతి, మాజీ సర్పంచ్ రామ్ లాల్, కమీషనర్ విజయనంద్, ఎడ్జర్ల క్లష్టర్ పశువైద్యాధికారి కృష్ణమనోహర్, నాయకులు కోంపెల్లి సురెందర్ రెడ్డి, అఫ్జల్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపివేయాలి




**ప్రజాపక్షం/వరంగల్ :** గత 11 రోజులుగా నిరాధారమైనటువంటి ఆరోపణలతో ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపేయాలని, భారత అమెరికా స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)జిల్లా కన్వీనర్లు రాచర్ల బాలరాజు ఇసంపల్లి బాబు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎస్‌కెఎంజాతీయ కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం అమెరికా, ఇజ్రాయిల్ దిష్టిబొమ్మను రైతు సంఘాల నాయకులు తగలబెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడి చేసి మొత్తం ప్రపంచాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాయని విమర్శించారు. నిరాధారమైన ఆరోపణలతో ఇరాన్ అధిపతి అయితుల్ల ఖమేనితో పాటు నేటికీ 1000 కి పైగా ప్రజలను ఈ దేశాలు చంపివేశాయని, పాఠశాలలు, ఆసుపత్రులపై బాంబుల దాడి చేశారన్నారు. అలాగే నేటి పార్లమెంటు సమావేశాల్లో విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లు, భీమా రంగం ప్రైవేటీకరణ మొదలగు ప్రజా వ్యతిరేక బిల్లులు మోదీ ప్రభుత్వం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెఎం కన్వీనర్ సుధమల్ల భాస్కర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, అక్కపెల్లి సుధాకర్, మైదం పాణి, పెద్దింటి కొమ్మాలు, ఎండి అక్బర్, అప్పనాపురం నర్సయ్య, పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డికు శుభాకాంక్షల వెల్లువ



**ప్రజాపక్షం/నెక్కొండః** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల నర్సంపేట ప్రాంతంలో ఆనందం నెలకొంది. గతంలో అసెంబ్లీ డిలిమిటేషన్‌కు ముందు మానుకోట నియోజకవర్గం నుండి తెలుగుదేశం తరుపున శాసనసభ్యుడిగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి, నెక్కొండ మండల ప్రజలకు, స్థానిక నాయకులకు సుపరిచితుడు. ఈ సందర్భంగా నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో భూంపల్లి దేవేందర్ రావు, చల్ల శ్రీపాల్‌రెడ్డి కలిసి వేం నరేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. రాజ్యసభలో తెలంగాణ సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలందించాలని ఆకాంక్షించారు. వేం నరేందర్‌రెడ్డి రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం రాజ్యసభలో రాష్ట్రానికి మరింత ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో పిహెచ్‌సికి కొత్త వెలుగు

**ప్రజాపక్షం/నెక్కొండః** వరంగల్ నెక్కొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పిహెచ్‌సి)లో ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుతో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయి. కార్యక్రమం ప్రారంభానికి ముందు నిర్లక్ష్యంగా ఉన్న ప్రాంగణం, ఇప్పుడు శుభ్రతతో, సక్రమమైన వాతావరణంతో కనిపించడం స్థానికులను ఆకట్టుకుంటోంది. కార్యక్రమానికి ముందు పిహెచ్‌సి పరిసరాల్లో చెత్త, పెరిగిన మొక్కజొన్నలు, నిర్లక్ష్య వాతావరణం కనిపించేది. రోగులు వారి బంధువులు అసౌకర్యాలను ఎదుర్కొవాల్సి వచ్చేంది. అయితే ప్రజాపాలన...ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన శుభ్రత కార్యక్రమాలు, సౌకర్యాల మెరుగుదలతో ఆసుపత్రి ప్రాంగణం పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం పిహెచ్‌సి పరిసరాలు పరిశుభ్రంగా మారి, రోగులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడింది. ముందు, తర్వాత తీసిన ఫోటోలు ఈ మార్పును స్పష్టంగా చూపిస్తున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థంగా అమలు చేస్తే ప్రజలకు ఎంత ప్రయోజనం కలుగుతుందో ఈ మార్పు ఉదాహరణగా నిలుస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయిన గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పాఖాల వాగు కింద పంటలకు నీరు విడుదల చేయాలని విజ్ఞప్తి



**ప్రజాపక్షం/గూడూరు :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం పరిధిలోని పాఖాల వాగు కింద సాగు చేస్తున్న పంటలకు తక్షణం నీళ్లు విడుదల చేయాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికోండ మధు కోరారు.ఈసందర్బంగా ఆయన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కలిసి రైతులు ఎదుర్కోంటున్న నీటి సమస్యను వివరించారు. పాఖాల వాగు కింద సాగు చేస్తున్న పంటలు నీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉందని ఆయన తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే మురళి నాయక్ వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోనుగోడు గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఎమ్మెల్యేతో మధు చర్చించారు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను త్వరలో చేపట్టాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## మహిళ హత్య



ప్రజాపక్షం/పాపన్నపేట : ఓ మహిళను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసిన ఘటన ఏడుపాయల వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం కొడుపాక గ్రామానికి చెందిన బ్యాగరి సులోచన (35) కొన్నేళ్ల క్రితం భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. మెదక్‌లో కూలీ పనులకు వెళ్తూ జీవిస్తుంది. కాగా సోమవారం ఉదయం కూలీ పనుల కోసం వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.దీంతో ఇంటి వద్ద ఉన్న కుమారుడు రాజేష్ బంధువులకు సమాచారం అందించారు. ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం అటుగా వెళ్లిన స్థానికులు ఏడుపాయల సమీపంలోని చెలిమ కుంట వద్ద అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి ముఖంపై కర్రతో దాడి చేసిన బలమైన గాయం ఉండడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు. మృతురాలి సోదరుడు దేవయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టేషనరీ అందజేత



ప్రజాపక్షం/పాపన్నపేట : మండల పరిధిలోని యూసుఫ్‌పేట ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన చెందిన అడ్వకేట్ సాయిబాబా గౌడ్ స్టేషనరీ సామగ్రి మంగళవారం పంపిణీ చేశారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు, కవర్లు, ఎరేజర్లు, షార్ప్‌నర్లు, స్కేలు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇటువంటి సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అడ్వకేట్ సాయిబాబా గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రేణుకా మాతా అభిషేకం



ప్రజాపక్షం/-కొల్చారం : రేణుకా ఎల్లమ్మ దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని గౌడ సంఘం సభ్యులు అమ్మవారిని కోరుకున్నారు. మంగళవారం పుల్లారెడ్డి కాలేజీ వారి ఆధ్వర్యం లో శ్రీ రేణుకా మాతా ఆలయంలో మహేష్ అ ప్ప అభిషేకం, అర్చన అ లం కరణ, పూజా కార్యక్రమాన్ని నిర్వహించా రు. పూజలో శివ కుమార్ గౌడ్, కిరణ్ గౌడ్, సుధాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మహిళలు పట్టుదలతో ముందుకు సాగాలి

### టీజీఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి



ప్రజాపక్షం / సంగారెడ్డి : సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే మహిళలు ప్రతి రంగంలో అద్భుతాలు సృష్టించగలరని టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్నా తమ బాధ్యతలను మరువకుండా అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎదగాలని ఆమె అన్నారు. మహిళా సాధికారత ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ మహిళలు సహనం పట్టుదలకు ప్రతిరూపాలని అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగ విధులను సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మహిళా ఉద్యోగులకు సూచించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మహిళ ఉద్యోగులు కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ఈ సందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు. అంతకు ముందు మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి విజయలక్ష్మి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ, కార్యదర్శి రవి, కోశాధికారి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు వెంకటటరెడ్డి, శ్రీకాంత్, రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మలా రాజకుమారి, హెచ్‌డబ్ల్యుఓ రాష్ట్ర అధ్యక్షుడు బాస్కర్, పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్షుడు బలరాం, సుధామణి, లక్ష్మి, సంధ్యారాణి, వెంకటేశం, యాదవ్ రెడ్డి, షరీఫ్, జగన్ , వివిధ శాఖల మహిళ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి

### ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడెం కృష్ణారెడ్డి



ప్రజాపక్షం/గజ్వేల్ : రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ వూడెం కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి నాలుగు సార్లు భరోసా నిధులు విడుదల చేయాల్సి ఉండగా, అందుకు భిన్నంగా రైతులను మభ్యపెడుతూ, ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. పెట్టుబడి ఆశతో ఉన్న రైతులు అప్పు చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పుకున్నప్పటికీ ఆచరణలో మాత్రం అమలుకు నోచడం లేదని ఎద్దేవా చేశారు. దీంతో రైతులు అప్పులు చేసి ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. పంచాయతీ ఎన్నికల కోడ్ ను సాకుగా చూపిన సిఎం రేవంత్ రెడ్డి అనంతరం రైతుభరోసా నిధుల విడుదల విషయాన్ని మర్చిపోయినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అసలుకే మోసం తెచ్చినట్లు విమర్శించారు. సంక్రాంతి, మున్సిపల్ ఎన్నికలు అంటూ చెప్పుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డి అన్నదాతలను మోసం చేయకుండా వెంటనే ఆదుకునే చర్య చేపట్టాలని, లేనిపక్షంలో రైతులను చైతన్యం చేసి నిరసన కార్యక్రమాలు చేపడతామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ చంద్రం, కౌన్సిలరు కనకయ్య, సురేష్, మురళి, శ్రీధర్, నర్సింహులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక శిక్షణ తరగతులకు ఏర్పాట్లు

### కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాలు జారీ

ప్రజాపక్షం/మెదక్ : ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మార్చి 12 వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల శిక్షణా తరగతులకు సంబంధించి మినిట్ టు మినిట్ కార్యక్రమాన్ని సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. మంగళవారం మెదక్ కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా పాలన అధికారి ప్రతిమా సింగ్, జిల్లా అన్ని శాఖల అధికారులతో కలిసి రాష్ట్ర సిఎస్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రజాపాలనను మరింత ప్రజలకు చేరువ చేయడానికి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులకు సమగ్ర అవగాహన కోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా మార్చి 12న నిర్వహించే కార్యక్రమానికి సంబంధించి విభాగాల వారీగా మినిట్ టు మినిట్ ప్రోగ్రాం రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో ప్రజా పాలనప్రగతి ప్రణాళిక అమలు పై సమీక్ష నిర్వహించారు. 99 రోజుల ప్రత్యేక కార్యాక్రమంలో భాగంగా చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రతిరోజూ సమీక్షిస్తూ మున్సిపల్ అధికారులు, జిల్లా పంచాయతి అధికారుల నుండి రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, గ్రామాలు, పట్టణాల్లో శుభ్రత ,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ హక్కుల కోసమే రీసర్వే

### అదనపు కలెక్టర్ నగేష్

ప్రజాపక్షం/రామాయంపేట : భూ హక్కుల కోసమే రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సుమారు వంద సంవత్సరాల క్రితం నిజాం ప్రభుత్వం భూమి నక్షను రూపొందించడం జరిగిందన్నారు. అప్పటి నుండి కొన్ని గ్రామాల్లో భూనక్షలో సమస్యలు తలెత్తాయన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా చేసి భూమికి భూదార్‌ను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రమాదేవి, ల్యాండ్ సర్వే ఏడి కిషన్, తహసీల్దార్ రజనికుమారి, ఎంపీడీవో శాజీలోద్దీన్, డిపిఆర్‌వో రాంచంద్రరాజు, సర్పంచు బక్కయ్య గారి యాదగిరి, ఉపసర్పంచ్ ఎంఎస్ ప్రసాద్‌తో పాటు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ కలాం డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన.. ప్రగతి పాలన



ప్రజాపక్షం / పటాన్‌చెరు : పటాన్‌చెరు డాక్టర్ కలాం డిగ్రీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్చెరులో ప్రజాపాలన పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రికార్డుల నిర్వహణ, కార్యాలయంలో తాగునీరు, ట్యాంకుల పరిశుభ్రతను బోధనేతర సిబ్బంది నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ప్రవీణ ఈ విషయాన్ని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అరుణ్‌కుమార్, ఎం సంగమేశ్వర్ ,కె.రాజమణి,పోచమ్మలతో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### తహసీల్దార్ శ్రీనివాస్



ప్రజాపక్షం/వెల్దుర్తి : ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా, ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్దుర్తి ఇన్చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్ ఆర్ఐ నర్సింగ్ యాదవ్ హెచ్చరించారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని ఉప్పు లింగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక డంపులు నిల్వ ఉంచారన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా నిర్వహించిన 50 ట్రాక్టర్ల ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఎవరైనా అక్రమ రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా నిరుపేదలు ఉంటే ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే వారికి ప్రభుత్వం నుండి ఇసుక ఇచ్చేందుకు అనుమతి ఇస్తామని, అక్రమంగా ఇసుక రవాణా చేస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గుడిసెకు నిప్పంటించిన వ్యక్తిని రిమాండ్‌కు తరలింపు



ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కృష్ణ అనే వ్యక్తి గుడిసెకు నిప్పంధించిన విషయం విలువలోకి వచ్చింది. ఫిర్యాది కొడుకు అగు వడ్డె కృష్ణ తండ్రి మల్లేశం, వయస్సు 26 సం॥, కల్వకుంటకు చెందిన వ్యక్తి హమాలీ పని చేస్తూ,వాటితో ప్రతి రోజు మద్యం సేవించి తరచుగా ఇంట్లో గొడవలు చేసేవాడు. ఈనెల 9వ తేదీన ఫిర్యాది కొడుకు మద్యం సేవించి వచ్చి ఫిర్యాది భార్యతో గొడవ పడగా, ఫిర్యాది అతనితో వారించాడు. దాంతో కోపంతో ఫిర్యాది కొడుకు అగు కృష్ణ వారు నివసించే గుడిసె వద్దకి వెళ్లి రాత్రి సుమారు 10:00 గంటలకు వారి గుడిసెకు నిప్పు పెట్టాడు. ఈ ఘటనలో గుడిసె పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు, కానీ సుమారు రూ.50,000 ఆస్తి నష్టం జరిగిందని అని బాధితుడు వడ్డే మల్లేశం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిజాంపేట్ ఎస్ఐపి బి.రాజేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించి గుడిసెకి నిప్పు పెట్టిన వడ్డే కృష్ణని రిమాండ్ కి తరలించారు.

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి



పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంగాని మల్లేశ్వర్

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి సావిత్రి బాయి పూలే అని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్ అన్నారు. మంగళవారం కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్యా కేంద్రం ప్రాంగణంలో పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 129వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే ఆశయ సాధన సమితి (పాస్) డాక్టర్ మల్లేశ్వర్ ముందుగా చదువుల తల్లి సావిత్రి బాయి విగ్రహానికి పూలమాల వేసారు. ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్ల య్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మెరుగు బాబు యాదవ్, ఆకా రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగాల సుధాకర్, జిల్లా కార్యదర్శి డాక్టర్ ఏ.సంపత్ కుమార్, విజయ్, మంద శ్యాం, గైని రవీందర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నెక్కొండ :** స్థానిక నెక్కొండ పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి సభ్యులు ఈదునూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కోర్ కమిటీ సభ్యుడు ఈదునూరి యాకయ్య హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహజ కవి మందుల పరమాత్మ, అంబేద్కర్ సంఘం నాయకులు ఇటుకాల సంజీవ, రాష్ట్ర గురుకులాల సలహాదారులు గడ్డం రమేష్, కాన్కుర్తి శ్రీనివాస్, సిసి గంధం ఏకాంబరం, సిసి వల్లందాసు మంజుల, అకౌంటెంట్ శ్వేత, కంప్యూటర్ ఆపరేటర్ ఈదునూరి శ్రీనివాస్, విఓఏ కవిత, గ్రామ సంఘం అధ్యక్షురాలు శకుంతల తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళులు అర్పించారు.



**ప్రజాపక్షం/రాయపర్తి :** సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి ఆదర్శమని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని పురస్కరించుకొని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్చ రమేష్, పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్, దళితరత్న అయిత మల్లేష్, వార్డు మెంబర్లు గారే కళ్యాణి విష్ణు, దొంతమల్ల భీమేష్, మాజీ సర్పంచ్ ఎండి ఉస్మాన్, దళితరత్న పోలేపాక బిక్షపతి, బిల్ కలెక్టర్ కారుబోతుల రామచంద్రయ్య, కొండేటి రాజు, పిల్లి రాజు, భద్రయ్య, రామనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నర్సింహులపేట :** అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అని ఎస్సై మాలోతు సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సావిత్రి బాయి పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతర కేవీపీఎస్ 2026 డైరీని అవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఉపసర్పంచ్ కాస యాకయ్య, ప్రజా సంఘాల జిల్లా నాయకులు గునిగంటి మోహన్, కేవీపీఎస్ జిల్లా నాయకులు మందుల యాకుబ్, గాడిపెల్లి రవి, ఆకుతోట సంపత్, ఉమేష్, యాకన్న, వీరన్న పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** ముల్కనూరులోని ప్రజా గ్రంధాలయ ఎదురుగా గొప్ప సంఘ సంస్కర్త భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటీ జేఏసీ ప్రజా ప్రజా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదట సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, మేకల బాబురావు, కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, సల్వాజీ రవీందర్ రావు, నాయకులు మహమూద్ గౌస్ ఖాన్, కోటేశ్వర్ రావు, అఫ్జల్, సంపతి రఘు, మూటిక రాజు యాదవ్, ఆర్.కే నరేంద్ర, వినయ్, దరిగి రమేష్, గద్దెపాటి సాయి కుమార్, సారిక తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హనుమకొండ :** భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలైన మహనీయురాలు సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యాలయం, రామ్ నగర్, హనుమకొండలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, బోట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, డి.భాను నాయక్, నాయకులు కారు ఉపేందర్, జంపాల రమేష్, తొట్టె మల్లేష్, ధనమ్మ, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా విక్రయాల్లో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

మండల వ్యవసాయ అధికారి వేణు



**ప్రజాపక్షం/కమలాపూర్ :** రైతులకు యూరియా బస్తాలు అందించడంలో ఫర్టిలైజర్ షాప్ యజమానులు కొందరు ఇతర మందులు తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి వేణు అన్నారు. కమలాపూర్ మండలంలోని ఫర్టిలైజర్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా స్టాక్ రిజిస్టర్, ఎరువుల నిలువలను పరిశీలించారు. అలాగే మండలంలోని రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్నటువంటి సబ్సిడీలను పొందడానికి ఫార్మర్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉందని, కావున మిగిలినటువంటి రైతులు క్లస్టర్‌కి సంబంధించినటువంటి మండల విస్తరణ అధికారులతో, సమీప మీ సేవలో ఫార్మర్ రిక్వెస్ట్ చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## డ్రగ్స్ నియంత్రణపై ఉపాధ్యాయ, తల్లిదండ్రుల పాత్ర కీలకం

ఈగల్ టీం డిఎస్‌పి ఉపేందర్




**ప్రజాపక్షం/కమలాపూర్ :** డ్రగ్స్ వినియోగిస్తున్న విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టి కృషితో డ్రగ్స్ నియంత్రణ చేయడంలో కీలకపాత్ర పోషించాలని ఈగల్ టీం డిఎస్‌పి ఉపేందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కి అడ్డుకట్ట, డ్రగ్స్ నిర్మూలన తెలంగాణగా మార్చాలనే నినాదంతో కమలాపూర్ లోని కమ్యూనిటి హాల్ లో కమలాపూర్ సిఐ నవీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈగల్ టీం డిఎస్‌పి ఉపేందర్ మాట్లాడుతూ.... డ్రగ్స్ అనేది ప్రస్తుత రోజుల్లో పెనుభూతంగా మారి విద్యార్థుల జీవితాలని నాశనం చేస్తుందని, దాని వల్ల జరిగే అనార్థాన్ని వివరించారు. పిల్లలని డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండాలని, తల్లిదండ్రులకి, స్కూల్ యజమాన్యానికి, ప్రజలకి తగు సూచనలు, సలహాలు అందజేశారు. విద్యార్థులకు పాఠశాల సమీపంలో పాన్‌షాప్ నిర్వాహకులు గంజాయి, సిగరెట్లు అమ్ముతూ పిల్లలను కొంత మంది నాశనం చేస్తున్నారని అన్నారు. ఎవరైనా గంజాయిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే 1908 అనే నెంబర్‌కు కాల్ చేయాలని విద్యార్థులకు చెప్పారు. అదే విధంగా మర్రిపల్లి గూడెం, శనిగరం, ఉప్పల్ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్, ఉపాధ్యాయుల సమక్షంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, కమలాపూర్ ఎస్ఐ దిలీప్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల వ్యవసాయ అధికారి వేణు, మండల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా యువతకి వాలీబాల్ కిట్స్, క్రికెట్ కిట్స్‌ని బహుమతులుగా అందించారు.

## కనుల పండువగా వెంకటేశ్వర కల్యాణం

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల వరిధిలోని అబ్లాపూర్‌లో మంగళవారం వద్మావతి సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శివ పార్వతుల కళ్యాణ వేడుకలు కనుల పండుగగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు నీరుడి లక్ష్మమ్మ నారాయణ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన పదవ వార్షికోత్సవ వేడుకలకు రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవ నంద సరస్వతి ముఖ్య అతిథులుగా విచ్చేసి, వేడుకలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణములు ఇస్తూ, ప్రతి ఒక్కరు భగవంతుని పూజించాలని, ధర్మ నియమాలు పాటించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, భక్తులు కళ్యాణ వేడుకను తిలకించి, అక్షింతలు వేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# నాయకుడిలా కాదు.. ప్రజాసేవకుడిలా పని చేస్తా

కంఠాత్మకూర్ సర్పంచ్ కొంగంటి తిరుపతి

**ప్రజాపక్షం/నడికూడ :** హన్మకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారముతో మంజూరు అయిన హైస్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి సర్పంచ్ కొంగంటి తిరుపతి భూమిపూజ చేసిన అనంతరం పనులు ప్రారంభించారు. సర్పంచ్ కొంగంటి తిరుపతి మాట్లాడుతూ గ్రామానికి హైస్కూల్‌కు ప్రహరీ గోడ మంజూరు చేయించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి నా తరపున గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వలన స్కూల్ విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం వల్ల ఎమ్మెల్యే ప్రహరీ కూడా మంజూరు చేయించడం జరిగిందని ఒక నాయకుడిలా కాకుండా ప్రజా సేవకుడిలా నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమారస్వామి, పాఠశాల హెచ్ ఎమ్ ప్రణిత, వార్డ్ మెంబర్లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కోర్టు నిబంధనలు ఉల్లంఘించి నిందితుడు బోరిగంలో వీరంగం..

**ప్రజాపక్షం/లక్ష్మణ్ చందా:**నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చాంద మండలం బోరిగాం గ్రామంలో గిరిజనులపై జరిగిన దాడి ఘటనలో నిందితులు కోర్టు నిబంధనలను బేఖాతరు చేస్తూ మళ్ళీ రెచ్చిపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.గతంలో గిరిజనులపై భౌతిక దాడికి పాల్పడి,పోలీస్ స్టేషన్‌పైనే దాడి చేసిన నిందితులకు ఇటీవల కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.అయితే,అ నిబంధనలను తుంగలో తొక్కి నిందితులు మళ్ళీ బాధితులపై దాడికి ప్రయత్నించడం గమనార్హం.. కోర్టు నిబంధనల ప్రకారం బాధితులను భయపెట్టకూడదని ఉన్నప్పటికీ,నిందితులు మళ్ళీ దౌర్జన్యానికి దిగడంతో బాధితులు,గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు లోనవుతున్నారు. నిందితుల ఉల్లంఘనలపై ఇప్పటికే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ,నిందితులు బహిరంగంగా తిరుగుతూ మళ్ళీ దాడులకు యత్నిస్తుండటంపై గిరిజన సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**చట్టం అంటే భయం లేదా..?** నిందితుల వెనుక ఉన్న రాజకీయ శక్తుల అండ చూసుకునే వారు చట్టాన్ని,కోర్టు నిబంధనలను లెక్కచేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.''డబ్బు,కులం, రాజకీయ అండ ఉంటే చట్టాన్ని చుట్టంలా మార్చుకోవచ్చా.?'' అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికే పోలీస్ స్టేషన్ పై దాడి చేసినా నిందితులకు వస్తుండగా,ఇప్పుడు ఏకంగా కోర్టు ఆదేశాలనే ఉల్లంఘిస్తుండటం శాంతిభద్రతల దుస్థితికి అద్దం పడుతోంది. ప్రభుత్వం,ఉన్నత స్థాయి పోలీసు అధికారులు వెంటనే జోక్యం చేసుకొని, నిబంధనలు ఉల్లంఘించిన నిందితుల బెయిల్‌ను ద్దు చేసి,వారిని శిక్షించాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

## గోదావరి నది పుష్కరాలపై అధికారులతో సమీక్ష

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**రానున్న గోదావరి నది పుష్కరాలకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లపై బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ,గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి పటిష్ట ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని వారి ఆధ్వర్యంలో చేపట్టబోయే పనులు గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్,డిఎంహెచ్వో రాజేందర్,వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టివి వితరణ

**ప్రజాపక్షం/నిజామాబాద్:**ధర్పల్లి మండల కేంద్రంలోని నడిమి తండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్‌సింగ్ తండా (లక్ష్మీ చెరు తండా) ఎంపీపీ ప్రాథమిక పాఠశాలకు నడిమి తండాకు చెందిన అంగన్‌వాడీ టీచర్ కవిత రాంచందర్ నాయక్ దంపతులు టివిని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ పాఠశాలలో టివి అవసరముందని తెలుసుకుని స్పందించి ప్రాథమిక పాఠశాలకు అందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ప్రభుత్వపాఠశాల బలోపేతం కోసం ప్రతిఒక్కరూ స్పందించాలని కవితా రాంచందర్ దంపతులను ఆదర్శంగా తీసుకుని వారు చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని కోరారు. టివి అందజేసిన దంపతులకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కవిత, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించిన : ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/బైంసా:** రైతుల సంక్షేమం, పశుసంపద రక్షణలో భాగంగా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్,హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు,పశుపోషకుల అభివృద్ధే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.పశుసంపదను కాపాడేందుకు గాలికుంటు వంటి వ్యాధుల నివారణకు టీకాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# బైంసాలో సావిత్రిబాయిఫూలే వర్ధంతి..




**ప్రజాపక్షం/బైంసా:**బైంసా పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు మహానీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చింతలభోరి గ్రామ సర్పంచ్ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ బోస్లే పండిత్ రావు పటేల్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శిగా ఎన్నుకోబడిన సందర్భంగా వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భోంస్లే పండితరావు పటేల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇటీవల నిజామాబాద్ లో పొన్నం ప్రభాకర్ గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ వాగ్దాన అమలులో ఇచ్చిన ఒక నెల గడుపు ముగియడానికి వస్తుందని కావున వెంటనే హామీలను అమలు చేయాలని లేనియెడల యావత్ తెలంగాణ మరో ఉద్యమమునకు నాంది పలకాల్సి వస్తుందని తెలిపారు.చాకేటి లస్మన్న మాట్లాడుతూ మిలియన్ మార్చ్ నకు జ్ఞాపకంగా ఈ రోజు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి మిలియన్ మార్చ్ డే కార్యక్రమం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శి చాకేటి లస్మన్న,ప్రముఖ రచయిత పుండలికరావు,కుంటాల మండల ఉద్యమకారులు ఫోరం కార్యదర్శి కిష్టయ్య పాల్గొన్నారు.

# దివ్యాంగుల వెహికిల్స్ అన్నింటికి రోడ్ టాక్స్ మినహాయింపు ఇవ్వాలి

**ప్రజాపక్షం/సారంగాపూర్:**కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలని దివ్యాంగులు వాహన కొనుగోలు రాయితీలు లైఫ్ టాక్స్ మినహాయింపు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమగ్ర విధానం తీసుకురావాలని,కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అమలు చేయాలని తెలంగాన దివ్యంగుల రాష్ట్ర నాయకులు,స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ డిమాండ్ చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న విధానాల ప్రకారం వాహన కొనుగోలు,రిజిస్ట్రేషన్ పన్నులపై రాయితీలు పొందాలంటే వాహనం దివ్యాంగులు అనుకూలంగా ప్రత్యేకంగా మార్పులు చేయబడాలని, వాహనం దివ్యాంగుల పేరుపై రిజిస్ట్రేషన్ అయి ఉండాలని అలాగే ఆ వ్యక్తి స్వయంగా వాహనం నడపగలగాలి,ఇన్వాలిడ్ క్యారేజ్ ఎండార్స్మెంట్ ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని నిబంధనలు ఉన్నాయని ఈ నిబంధనల కారణంగా ఒక విచిత్ర పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే ముందుగా ప్రత్యేకంగా మార్చిన వాహనం అవసరం,కానీ వాహనంపై రాయితీలు పొందాలంటే ముందుగానే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని చెప్పడం వల్ల దివ్యాంగులకు ఈ ప్రక్రియ దాదాపు అసాధ్యంగా మారుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన స్పైనల్ కార్డ్,ఇంజరీ, మస్కులర్ డిస్ట్రోఫీ వంటి తీవ్రమైన వైకల్యాలు ఉన్న దివ్యాంగులు స్వయంగా వాహనం నడపడం కష్టమని అయిన వారికి రవాణా సౌకర్యం అత్యంత అవసరమని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.అందువల్ల దివ్యాంగులు స్వయంగా డ్రైవింగ్ చేయాలి అనే నిబంధనలను తొలగించి,వారు డ్రైవర్ ను నియమించుకునే అవకాశాన్ని కల్పించే విధంగా సమగ్ర విధానం రూపొందించాలని చేయాలని కోరారు. అదే విధంగా దివ్యాంగుల వాహనాల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్‌సి) దివ్యాంగజన్ ఓనర్ షిప్'' నమోదు చేయాలని భారత ప్రభుత్వ రోడ్డు రవాణా,జాతీయ రహదారల మంత్రిత్వ శాఖ తేదీ ఫిబ్రవరి 3,2023 న జారీ చేసిన మార్గదర్శకాలను తెలంగాణ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.దివ్యాంగులకు ప్రయాణం ఒక విలాసం కాదని,అది జీవన అవసరమని పేర్కొంటూ సరళమైన మెరుగుపడతాయని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలంగాణద రాష్ట్ర నాయకులు స్పందన నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాక్ పెల్లి సురేందర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు డిమాండ్ చేశారు.

# ఫైల్స్ క్లియరెన్స్ వేగవంతం చేయాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** ఫైల్ క్లియరెన్స్ వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ సెక్షన్‌లను ఆమె పరిశీలించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని వివిధ జిల్లా శాఖల కార్యాలయాలతో పాటు జిల్లా స్వచ్ఛత పరిశుభ్రత పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలని అన్నారు. ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలని సిబ్బంది ని ఆదేశించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం చిన్న శంకరంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తనిఖీ చేశారు. కార్యాలయంలోని తహసీల్దార్ మాలతీ ని కార్యాలయంలోని పరిపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. క్లియరెన్స్, రికార్డ్ గదిలోకి వెళ్లి ఫైళ్లను పలు రికార్డులను పరిశీలించారు. ధరణి కి సంబంధించాన పట్టా మార్పిడి పట్టాలను తదితర ధృవ పథకాలను పరిశీలించారు.

ధరణిలో రైతులకు సంబంధించి మార్పు చేర్పులు గురించి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని మూడో నెంబర్ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అదికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్ర పరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతీ, ఆర్ ఐ రాజు, వనయ్, సిబ్బంది ఉన్నారు.

# కోర్టు తీర్పు అమలుపరచండి..



**ప్రజాపక్షం/బోథ్:**తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గుంజాల భాస్కర్ రెడ్డి..ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 8 వారాల్లో ప్రతి నెల 25 వేల పెన్షన్,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలనీ పైకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఉద్యమకారుల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుంజాల భాస్కర్ రెడ్డి తెలిపారు.కోర్టు తీర్పును దృష్టిలో ఉంచుకొని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల కమిషన్ను ఏర్పాటు చేసి ఉద్యమకారుల డిమాండ్లను పరిశీలించాలని కోరారు.ఉద్యమకారులకు అలాగే ఉద్యమంలో పనిచేసిన విలేకరులకు ప్రతినెల 25 వేల రూపాయల పెన్షన్,ఇళ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇల్లు,5 ఎకరాల భూమి,పిల్లలకు కే.జీ.టు పీ.జీ ఉచిత విద్య,బీమా సౌకర్యం,కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు కుంట వెంకటరమణ గౌడ్,దీటీ దేవిదాస్,వెంకటరమణ,ప్రకాష్

## ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట:**ప్రజలకు వేసవిలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సర్పంచ్ లింగంపెల్లి లత గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా మంగళవారం మండలంలోని అంకత్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల డంపింగ్ యార్డుతో పాటు ప్రధాన రహదారి పక్కన ఉన్న డ్రైనేజీల శుభ్రం చేసే పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రానున్నది వేసవి కాలం కాబట్టి గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా సిబ్బంది వెంటనే స్పందించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గనవేని పోచ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ కారుకురి ప్రదీప్ కుమార్, వార్డు సభ్యులు ఎంబడి తిరుమల, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుపాయల టీ జంక్షన్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు

### ఎస్‌పి శ్రీనివాసరావు

**ప్రజాపక్షం/కొల్చారం :** నిఘా నేత్రాలతో నేరాలను అరికట్ట వచ్చునని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద సిసి కెమెరాల ప్రారంభం చేశారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయడం ప్రాంతంలో భద్రతా చర్యలను పెంపొందించేందుకు కుల్చారం మండలం లోని ఏడు పాయల టీ జంక్షన్ నుండి 2వ బ్రిడ్జ్ వరకు మొత్తం 32 కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కెమెరాలను డి. వి. శ్రీనివాస రావు, ఐ.పి.ఎస్ ప్రారంభించారు. సీసీ కెమెరాల ద్వారా వాహనాల, ప్రజల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించడం, అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాలను గుర్తించడం, నేరాలను నిరోధించడం, గుర్తించడం, చట్టంసువ్యవస్థను కాపాడడం పోలీసులకు మరింత సులభమవుతుంది. అలాగే ఈ సీసీ కెమెరాలు నేరాల దర్యాప్తు మరియు విచారణలో పోలీసులకు ఎంతో సహాయపడతాయి, తద్వారా ప్రజల భద్రత మరింత మెరుగుపడుతుంది. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి శాంతి భద్రతలను కాపాడటంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ జార్జ్, ఎస్సై అహ్మాద్ మోహినుద్దీన్, చిన్న ఘనపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.